# Official Spokesperson's response to media queries regarding the resolution passed by Pakistan National Assembly regarding ‘Delimitation in the UT of J&K'

May 17, 2022

# ‘జే&కే యూటీలో డీలిమిటేషన్’కు సంబంధించి పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం గురించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

మే 17, 2022

**‘జే&కే యూటీలో డీలిమిటేషన్’కు సంబంధించి పాకిస్థాన్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం గురించి మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

“భారతీయ కేంద్రపాలిత ప్రాంతం అయిన జమ్మూ & కాశ్మీర్ (జే&కే యూటీ)లో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ విషయంలో పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ ఆమోదించిన హాస్యాస్పదమైన తీర్మానాన్ని మేము నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నాము.

పాకిస్థాన్ యొక్క చట్టవిరుద్ధ మరియు బలవంతపు ఆక్రమణలో ఉన్న భారతీయ భూభాగాలతో సహా, భారత్ అంతర్గత వ్యవహారాలపై మాట్లాడటానికి లేదా జోక్యం చేసుకోవడానికి పాకిస్థాన్‌కు ఎలాంటి అధికారం లేదు.

జమ్మూ & కాశ్మీర్ మరియు లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన మొత్తం భూభాగం భారత్‌లో ఇప్పటికీ, ఎప్పటికీ అంతర్భాగంగానే ఉంటుంది.

జమ్మూ, కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో డీలిమిటేషన్ ప్రక్రియ అనేది వివిధ పక్షాలతో విస్తృత సంప్రదింపులు మరియు భాగస్వామ్య సూత్రాల ఆధారంగా చేపట్టిన ప్రజాస్వామ్య ప్రక్రియ.

పాకిస్థాన్‌లోని నాయకత్వం తమ సొంత ఇంటిని చక్కదిద్దుకోవడానికి బదులు, భారత అంతర్గత వ్యవహారల్లో జోక్యం చేసుకుంటూ ఉండటం అలాగే నిరాధారమైన, రెచ్చగొట్టే విధంగా భారత వ్యతిరేక ప్రచారానికి పాల్పడుతుండటం దురదృష్టకరం.

భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ జరుపుతున్న సీమాంతర ఉగ్రవాదాన్ని తక్షణమే నిలిపివేయాలని అలాగే తన ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మూసివేయాలని; పాక్ ఆక్రమిత జమ్మూ, కాశ్మీర్ & లద్దాఖ్ (పీఓజేకేఎల్)లో తీవ్రమైన ఇంకా నిత్యకృత్యమైన మానవ హక్కుల ఉల్లంఘనలను ఆపేయాలని; పీఓజేకేఎల్ యొక్క స్థితిలో తదుపరి ఎలాంటి భౌతిక మార్పులు చేయకుండా ఉండాలని; అలాగే చట్టవిరుద్ధంగా ఇంకా బలవంతంగా తన ఆధీనంలో ఉన్న భారతీయ భూభాగాలను ఖాళీ చేయాలని మేము పునరుద్ఘాటిస్తున్నాము.”

**న్యూఢిల్లీ**
**మే 17, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.